క్లుప్తంగా

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



బండి సంజయ్‌తో భీమారం నాయకులు

మేడిపల్లి: స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలం చూపించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బీజేపీ మేడిపల్లి మండల నాయకులకు సూచించారు. శనివారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రిని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 22న కరీంనగర్‌లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర, మండలంలో బీజేపీ బలోపేతానికి తీసుకుబోయే చర్యలు గురించి చర్చించారు. కార్యక్రమంలో కొటగిరి లింగగౌడ్, దురిసెట్టి సత్యనారాయణ, పల్లి నర్సయ్య, బద్దం జలపతి రెడ్డి, సుధవేణి గంగాధర్ గౌడ్, పల్లి వంశీ, పల్లి భీమయ్య, గంట గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీ



తనిఖీ చేస్తున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల: పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో మున్సిపల్ అధికారులు శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిల్వ ఉంచిన పదార్థాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాలని లేకుంటే జరిమానా, లైసెన్సు రద్దు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, అశోక్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువు పరిశీలన



చెరువును పరిశీలిస్తున్న డీఈ, నాయకులు

మల్లాపూర్: మండల కేంద్రం శివారులోని పెద్దచెరువును శనివారం ఇరిగేషన్ డీఈ దేవానంద్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతిరెడ్డి, అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండేళ్ల క్రితం భారీ వర్షాలకు పెద్దచెరువుకి గండి పడిందన్నారు. కట్టమరమ్మతుకు నిదులు మంజూరయ్యాయని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శ్రీధర్, నాయకులు కోటగిరి ఆనంద్, ఎర్ర భూమయ్య, బండారి రమేశ్, మల్లేశ్, డబ్బా రమేశ్ రెడ్డి, తదితరులున్నారు.

జూనియర్ కాలేజీ ఏర్పాటుకు సన్నాహాలు



వసతులు పరిశీలిస్తున్న అధికారి, నాయకులు

మేడిపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయనున్న జూనియర్ కళాశాల కోసం జిల్లా అధికారి నారాయణ శనివారం తరగతి గదులు, వసతులు పరిశీలించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో ఈ విద్యా సంవత్సర నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం తరగతులను ప్రారంభించడానికి కావలసిన మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మన్ మాదం వినోద్, కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చేపూరి నాగరాజ్, మార్గం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బలగం రాజేష్, మార్గం నవీన్, గంగశేఖర్, రాజు, సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

నిరుపేద యువతి వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత

రాయికల్: మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి రాయికల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సందెల విక్రమ్ ఆధ్వర్యంలో శనివారం పుస్తెమెట్టెలు, వంట సామగ్రిని అందజేశారు.

పదేళ్లయినా.. అసంపూర్తిగానే..

- కలగానే రాయికల్ మినీ స్టేడియం
- నత్తనడకన నిర్మాణ పనులు
- నిధులు లేక నిలిపివేత



అసంపూర్తిగా ఉన్న రాయికల్ మినీ స్టేడియం

రాయికల్: రాయికల్ బల్దియాతో పాటు, మండలంలోని 32 గ్రామాల్లోని క్రీడాకారులకు ఆటల్లో ప్రోత్సహించేందుకు గత పదేళ్ల క్రితం రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మినీ స్టేడియం నిర్మాణం చేపట్టింది. కానీ ఇప్పటివరకు మినీస్టేడియం నిర్మాణ పనులు పనులు మాత్రం పూర్తి కావడం లేదు. క్రీడాకారులకు మినీస్టేడియం ఒక కలగానే మారింది. క్రీడాకారులకు మినీస్టేడియం లేకపోవడంతో క్రీడలకు దూరమవుతున్నారు.

రూ.2.10 కోట్లతో మినీ స్టేడియం పనులు

రాయికల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 2014లో రూ. 2.10 కోట్లతో మినీ స్టేడియం, భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. నిర్మాణ పనులు నత్తనడకన సాగడం, నిధులు చాలకపోవడంతో అంతర్గత భవనాల నిర్మాణం అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. పదేళ్లు గడిచినా అదనపు నిధులు మంజూరులేక పనులు పూర్తి కాక పోవడంతో మినీ స్టేడియం కలగానే మారింది. బల్దియాలో మినీ స్టేడియం పనులు పూర్తికాక పోవడంతో మండలంలోని భూపతిపూర్‌లో విద్యార్థులకు వేసవిలో శిక్షణ ఇస్తున్నారు. మినీస్టేడియం పనులు పూర్తయితే పట్టణ కేంద్రంలోనే క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీమంత్రి జీవన్‌రెడ్డి స్పందించి రాయికల్ పట్టణంలో మినీ స్టేడియం పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

స్టేడియం పనులు పూర్తి చేయాలి



రాయికల్ పట్టణంలో మినీస్టేడియం నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో వేసవి క్రీడల శిక్షణ కోసం భూపతిపూర్ గ్రామంలో శిక్షణ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు చొరవ చూపితేనే స్టేడియం పనులకు మోక్షం కలుగుతుంది.

– బందెల శ్రీనివాస్, పీఈటీ

క్రీడలకు దూరమవుతున్నాం



రాయికల్ పట్టణంలో మినీస్టేడియం పనులు పూర్తి కాక పోవడంతో క్రీడాకారులు ఆటలకు దూరమవుతున్నారు. కేవలం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న స్థలంలో సద్వినియోగం చేసుకుంటూ రన్నింగ్ మాత్రం ప్రాక్టీస్ చేస్తున్నారు. మిగతా క్రీడలకు క్రీడాకారులు దూరమవుతున్నారు.

– మోసరపు సంతోష్, క్రీడాకారుడు

శ్రీశంకర దాసమయ్య స్వామి ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు, భక్తులు

మల్లాపూర్: మేరు సంఘం ఆధ్వర్యంలో శ్రీశంకర దాసమయ్య సహిత శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం మల్లాపూర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో ప్రతిష్ఠాపన ఉత్సవాలు 3 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, 18న నిత్యహోమం, జలదివాసం, 19న యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ఠాపన, కల్యాణం, బోనాలు, పూర్ణహుతి, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మహాదేవుని ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో పాలరేవు గోదావరి నది వద్ద మహాదేవుడి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం శనివారం హంపి పీఠాధిపతి విరుపక్షాస్వామి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఆలయ గర్భగుడి ముందు నూతన మండపం, ఆలయంలో అన్నపూర్ణదేవి మాత విగ్రహం, ఏకశిల ధ్వజ స్థంభం పునప్రతిష్ఠ నిర్వహించారు. శివలింగం, గరుడ విగ్రహాలను ప్రతిష్ఠాపించారు. కార్యక్రమంలో అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సరస్వతీ మాతకు అభిషేక పూజలు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ శివారులోని సహస్ర లింగాల దేవాలయంలో శనివారం సరస్వతి దేవి పుష్కరాల సందర్భంగా సరస్వతి మాతకు అభిషేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు నలమాసు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

కథలాపూర్: మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. వేకువజామున స్వామివారి ఆరాధన, పుణ్యాహవచనం, అంకురార్పణ, రక్షాబంధనం పూజలు నిర్వహించారు. ఆదివారం హోమం, స్వామివారి కల్యాణం, అన్నదానం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

వరికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్త మహేశ్

జగిత్యాలఅగ్రికల్చర్: వరికి ప్రత్యామ్నయంగా ఇతర పంటలు సాగు చేసి ఆదాయం పొందాలని పొలాస వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎల్లాగౌడ్, డాక్టర్ మహేశ్‌లు సూచించారు. జగిత్యాల రూరల్ మండలంలోని గుట్రాజ్‌పల్లిలో శనివారం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట మార్పిడి చేయడంతో పాటు వరి స్థానంలో మొక్కజొన్న వంటి ఆరు తడి పంటలు సాగు చేయాలని కోరారు. రసాయన ఎరువులను వీలైనంతగా తగ్గించి సేంద్రియ, పచ్చిరొట్ట, జీవన ఎరువులు వాడాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో రవళి, పంచాయతీ కార్యదర్శి వనజ, రైతులు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి సిద్ధంగా ఉండాలి



జీపీ కార్యదర్శులతో సమావేశమైన అధికారులు

పెగడపల్లి: మండలంలో ఈ ఏడాది నిర్వహించే వన మహోత్సవానికి సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కార్యదర్శులతో వన మహోత్సవం, ఉపాధిహామీ పనులు, ఇంకుడు గుంతలు, గొర్రెలు, మేకలు, గేదెల షెడ్ల నిర్మాణాలు తదితర యాక్షన్ ప్లాన్ తయారీ అంశాలపై సమావేశం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ 23 గ్రామాల్లో 2.30 లక్షలు మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకుకార్యాచరణ మొదలెట్టాలని పేర్కొన్నారు. ఎంపీవో మహేందర్, ఏపీవో వేణు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

కోరుట్ల రూరల్: మండలంలోని సంగెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు గౌడ సంఘ నాయకులు శనివారం భూమిపూజ చేశారు. స్థానిక గౌడ సంఘ భవనం ముందు విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గొల్లపల్లి రామాగౌడ్, చంద్రశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగునూరి గంగాదర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు భూమయ్య,ప్రకాష్ గౌడ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్‌గా అభయ్‌రాజ్



అభయ్‌రాజ్

రాయికల్: రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్‌గా రాయికల్ మండలం కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అభయ్‌రాజ్ ఎంపికయ్యారు. అభయ్‌రాజ్ నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు రాష్ట్రస్థాయి పరిశీలకులుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా అభయ్‌రాజ్‌ను శనివారం డీఈవో రాము, సెక్టోరియల్ అధికారులు రాజేశ్, సత్యనారాయణ, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి అభినందించారు.

శివ పార్వతుల పంచలోహ ప్రతిమలు బహూకరణ



ప్రతిమలు బహూకరిస్తున్న దాతలు

పెగడపల్లి: మండల కేంద్రంలోని రాజన్న ఆలయానికి స్థానిక వ్యాపారి కొలిపాక సురేశ్ కుటుంబ సభ్యులు రూ. 30 వేల విలువ గల పంచలోహ శివ పార్వతుల ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా సురేశ్‌ను ఆలయకమిటీ చైర్మన్ శ్రీనివాస్, అర్చకులు గుండి శ్రీనివాస్‌శర్మ, సభ్యులు అభినందించారు.

కొమొరెడ్డి దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

కోరుట్ల: కోరుట్ల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేలు కొమొరెడ్డి రాములు–జ్యోతీదేవిల విగ్రహాలు ఏర్పాటు చేయాలని సీఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత, తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు చెన్నమనేని శ్రీనివాస రావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. అందుకోసం ఓ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.నియోజకవర్గంలో విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి జూన్ 8న కొమొరెడ్డి జ్యోతక్క వర్ధంతి రోజు విగ్రహాలు ఆవిష్కరించే విధంగా కమిటీ బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయం కాదని, నియోజకవర్గంలోని చాలా మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయమని పేర్కొన్నారు.

సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశం

మేడిపల్లి: మండలంలోని వల్లంపల్లిలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు శనివారం ముగిసింది.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బెజ్జారపు విజయలక్ష్మి, వెల్మల నవీన్‌రెడ్డి, ఆకుల లక్ష్మీనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కథలాపూర్: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ కథలాపూర్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం నిరసన తెలిపారు. బీహార్ రాష్ట్రంలో అంబేద్కర్ హాస్టల్‌లోని విద్యార్థులను కలవడానికి వెళ్లిన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని అడ్డుకోవడం దారుణమన్నారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎం.డీ రేహన్, కాశవత్రి వంశీ, నాయకులు మధుసూదన్‌రెడ్డి, అనిల్, మనోజ్, గంగాధర్ పాల్గొన్నారు.



ధర్మపురి: పట్టణంలోని శ్రీ సాయి శివబాలాజీ మందిరానికి వెళ్లే రహదారిలో డ్రైయినేజీ నీరు పొంగి పొర్లడంతో దుర్గంధం వెదజల్లుతోంది. గోదావరి, దేవాలయానికి భక్తులు ఈ రహదారి గుండా వెల్తుంటారు. కాలి నడకన, వాహనాల ద్వారా వచ్చే భక్తులకు ఈ నీరు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. డ్రైయినేజీలో పూడికతీత లేక చెత్త నిండి ఉండడంతో ఆ నీరంతా బయటకు చేరి రహదారి గుండా వెళ్తోంది. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజశేఖర్, బల్దియా కమిషనర్, ధర్మపురి సెల్ నం 6304101019

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి

కోరుట్ల రూరల్: మాజీ మావోయిస్టు నారాయణ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణ రైతు కూలీ సంఘం ఏర్పాటుతో పాటు జగిత్యాల జైత్రయాత్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, వంతడుపుల అంజయ్య, సుతారి రాములు, సురేశ్, భూమేశ్వర్, ఎండీ ముఖ్రం, తదితరులు పాల్గొన్నారు.

రాజారెడ్డి సేవలు మరువలేనివి

కథలాపూర్: కార్మికుల, రైతు కూలీల సంక్షేమం కోసం పాటుపడిన గడ్డం రాజారెడ్డి సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. కథలాపూర్ మండలం భూషణరావుపేటలో గడ్డం రాజారెడ్డి అనే కార్మిక సంఘం నేత ఇటీవల మృతిచెందగా.. బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్, జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ముక్రాం, రాంబాబు, మురళి, భూమన్న, కాంగ్రెస్ నాయకులు గడ్డం స్వామిరెడ్డి, వాకిటి రాజారెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు

జగిత్యాలక్రైం: జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ వద్ద కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. జగిత్యాల మున్సిపాలిటీలో వాటర్ ట్యాంక్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కుంటాల భీమయ్య ఈనెల 15న మిషన్ కాంపౌండ్ వద్ద ఉండగా పవర్ రమేశ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని అడుగగా భీమయ్య ఇచ్చేందుకు నిరాకరించడంతో రమేశ్ కులం పేరుతో దూషించి బండరాయితో దాడిచేశాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

మార్కెట్ కార్యదర్శి బదిలీ

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాల మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ శనివారం బదిలీ అయ్యారు. ఆయన స్పెషల్ గ్రేడ్ కార్యదర్శిగా పదోన్నతిపై కామారెడ్డి మార్కెట్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బోయిన్‌పల్లి మార్కెట్ కార్యదర్శిగా పనిచేస్తున్న రమణను ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించారు.

పచ్చిరొట్ట విత్తనాలు సకాలంలో అందించాలి

కథలాపూర్: పచ్చిరొట్ట విత్తనాలు ప్రభుత్వం సకాలంలో అందించాలని జిల్లా రైతు ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు బద్దం మహేందర్‌రెడ్డి కోరారు. శనివారం కథలాపూర్‌లో మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు ఎంత అవసరమో అంచనా వేసి రైతులకు సరిపడేలా పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేయాలన్నారు.

ధాన్యం లారీ బోల్తా

మేడిపల్లి: భీమారం మండలకేంద్రం మీదుగా ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ శనివారం వేకువజామున బోల్తాపడింది. దమ్మన్నపేటకు చెందిన ఓ రైతు నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకెళ్తున్న లారీ భీమారంలోని గ్రామచెరువు వద్ద సైడ్ వాల్ మట్టి కుంగిపోయి లారీ బోల్తాపడింది.

నిరుపేదలకు ఎల్‌వోసీ వరం

వెల్గటూర్: ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎల్‌వోసీ ఒక వరం లాంటిదని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుండాటి గోపిక అన్నారు. శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన రెడ్డి మల్ల విజయ్ కుమార్‌కు మంజూరైన రూ.లక్ష విలువైన ఎల్‌వోసీని అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు రమేష్, గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సర్టిఫికెట్లు

కోరుట్ల రూరల్: వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలకు ఉన్నతి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆరు రోజులుగా నిర్వహించిన ఫాస్ట్ ఫుడ్ శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన కూలీలకు ఎంపీడీవో ఓదెల రామకృష్ణా సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో జేడీఎం భారతి, ఆర్‌ఎస్‌ఈటీఐ సంపత్, ఏపీవో మమత, ఏపీఎం శంకర్, స్వప్న, భూమేశ్, అపర్ణ,రమేష్, వివిధ మండలాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఆర్థికసాయం

ధర్మపురి: ఏషియన్ చాంపియన్‌షిప్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను చాటిన క్రీడాకారిణి ఐశ్వర్యకు శనివారం బీజేపీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, రాష్ట్ర నాయకుడు దామెర రాం సుధాకర్, బండారు లక్ష్మణ్, చంద్రశేఖర్, లవన్‌కుమార్, సురేందర్ తదితరులున్నారు.

విద్యార్థులకు సన్మానం

జగిత్యాలటౌన్: పదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జగిత్యాల విశ్వకర్మ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని విశ్వకర్మ భవన్‌లో శనివారం సన్మానించారు. విశ్వకర్మ కుటుంబాలకు చెందిన 60 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. వీరితో పాటు బ్రహ్మంగారి నాట్య మండలి కళాకారులను సన్మానించినట్లు సంఘం ప్రతినిధులు తొగిటి గంగాధర్, పురుషోత్తం తెలిపారు. కార్యక్రమంలో కొండోజి మహేష్, టీవీ సత్యం, కన్నెపెల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా కొండగట్టుకు



పాదయాత్రగా వెళ్తున్న అంజన్న స్వాములు

వెల్గటూర్: మండల కేంద్రానికి చెందిన 17 మంది హనుమాన్ దీక్షా స్వాములు ఈ నెల 22న పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దీక్షా స్వాములు తెలిపారు.